# ప్రభుత్వ పథకాలే వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తాయి

పటేల్‌నగర్‌లోమంచినీటి పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట / కాచిగూడ, అక్టోబర్ 3: సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలే వచ్చే ఎన్నికల్లో బంపర్ మెజారీతో అంబర్‌పేటలో గెలిపిస్తాయని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అంబర్‌పేటలో ప్రత్యర్థి ఎవరైనా సరే...తన గెలుపు ఖాయమని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజల మద్ధతుతో బంపర్ మెజార్టీ సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఉదయం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, రాజకీయాలకు అతీతంగా నా ఫోన్‌కు వచ్చే ఫోన్ కాల్స్‌కు స్వయంగా మాట్లాడుతూ ప్రజల కష్ట,సుఖాలను తెలుసుకుంటూ వారికి అండగా నిలుస్తున్నానని వెల్లడించారు. అంబర్‌పేట నియోజకవర్గ ప్రజలకు 3 వేల డబుల్ బెడ్రూమ్‌లను ఉచితంగా పంపిణీ చేశానని, మరో 4 వేల మందికి గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేశానన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 4 వేల మందికి రూ.20 కోట్ల సీఎంఆర్‌ఎఫ్ కింద చెక్కులను అందజేసినట్లు పేర్కొన్నారు. ఇటీవల రూ.53 కోట్లతో ముసరాంబాగ్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.అదే విధంగా కాచిగూడలోని కర్ణాటక సాహిత్య మందిర్ నూతన భవన నిర్మాణానికి రూ.5 కోట్ల మంజూరు చేయడం జరిందన్నారు. రూ.15 కోట్లతో చేపట్టిన నారాయణగూడ మోడల్ రైతుబజార్ మార్కెట్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు చెప్పారు.అదే విధంగా లక్షలాది రూపాయలతో అంబర్‌పేటలో ముస్లిం శ్మశానవాటిక, బాగ్ అంబర్‌పేటలో హిందూ శ్మశాన వాటిక అభివృద్ధి పనులను ప్రారంహించినట్లు పేర్కొన్నారు. నాలుగున్నర ఏండ్లలోనే అంబర్‌పేట నియోజకవర్గంలోని 5 డివిజన్లకు చెందిన 4,819 అర్హులైన లబ్ధిదారులకు ఇప్పటి వరకు రూ.4,87,49,004 కోట్ల కల్యాణాలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను నేరుగా అబ్ధిదారులకు అందజేసి, అంబర్‌పేట చరిత్రలోనే రికార్డు సృష్టించినట్లు పేర్కొన్నారు.

**ప్రజా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం ..**

నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. కాచిగూడ డివిజన్‌లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి మోతీ మార్కెట్,శివాలయం, వీధి తదితర ప్రాంతాల్లో మంగళవారం అధికారులతో కలిసి ఎమ్మెల్యే పాదయాత్ర నిర్వహించి స్థానిక ప్రజల నుంచి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా బస్తీలో ఏళ్లనాటి తుప్పుపట్టిన డ్రైనేజీ పైపులైన్ల ద్వారా కలుషిత నీళ్లు వస్తున్నాయని, దీంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్యే కాలేరుకు ఫిర్యాదు చేయగా స్పందించిన ఎమ్మెల్యే పాత డ్రైనేజీని తొలగించి నూతన పైపులను వేయాలని జలమండలి అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ.. నియెజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిచేస్తూ, మౌలిక సదుపాయలు కల్పించేందుకు బాధ్యతగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా డివిజన్‌లో విద్యుత్ స్థంబాల చుట్టు ఫినిషింగ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు డివిజన్ అధ్యక్షుడు ఎర్ర బీష్మాదేవ్, పట్లూరి సతీశ్, బి.కృష్ణాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడలో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు

**పటేల్‌నగర్‌లో రూ.24.50లక్షలతో అభివృద్ధి పనులు..**

అంబర్‌పేట డివిజన్ పటేల్‌నగర్‌లో రూ.24.50లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మంగళవారం ప్రారంభించారు. డివిజన్‌లోని పటేల్‌నగర్‌లో రూ.6లక్షల నిధులతో పటేల్‌నగర్‌లో ఏర్పాటు చేయనున్న మంచినీటి వాటర్ పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. రూ.18.50లక్షలతో నరేంద్రనగర్‌లో నిర్మించిన మల్టీపర్పస్ కమ్యూనిటీహాల్ షెడ్డును కూడా కార్పొరేటర్‌తో కలిసి ప్రారంభించారు. నరేంద్రనగర్‌లో అవసరమైన స్థలం ఉన్నప్పటికి గత ఎమ్మెల్యే పట్టించుకోలేదని స్థానికులు ఎమ్మెల్యేకు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారులను ఆదుకోవాలి

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని కోరుతూ తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి అధ్యక్షుడు జి. రూబిస్టీవెన్‌సన్, ఉపాధ్యక్షుడు శశిధర్ శిల్పి మంగళవారం ఎమ్మెల్సీ కవితను కలిసి వినతిపత్రం సమర్పించారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉద్యమకారుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

– అంబర్‌పేట, అక్టోబర్ 3

## ఫుట్‌బాల్‌లో హైదారాబాద్ జట్టుకు రెండవ స్థానం

ఇటీవల సంగారెడ్డి జిల్లా, సదాశివపేటలో నిర్వహించిన తెలంగాణ స్కూల్స్ గేమ్స్ అండర్-19 బాలుర జూనియర్ కాలేజ్ ఫుట్‌బాల్ పోటీల్లో హైదారాబాద్ జిల్లా జట్టుకు రెండవ స్థానం లభించింది.ఈ కార్యక్రమంలో హైదారాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఒడ్డెన్న, జూనియర్ కాలేజ్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎ.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

– కాచిగూడ, అక్టోబర్ 3

## తాగిన మైకంలో దాడిచేసిన వ్యక్తి రిమాండ్

కాచిగూడ, అక్టోబర్ 3: తాగిన మైకంలో వ్యక్తులపై దాడి చేసిన వ్యక్తిని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ రామలక్ష్మణరాజు, ఎస్సై సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిషా ప్రాంతానికి చెందిన జైకృష్ణ బిస్వాల్ కుమారుడు టూటన్ బిస్వాల్ అలియాస్ పింటూ(32) కాచిగూడ లింగంపల్లిలోని వుడ్‌సైడ్ హోటల్‌లో పనిచేస్తున్నాడు. గత నెల 29వ తేదీ అర్ధరాత్రి మద్యం మత్తులో పింటూ, నిఖిల్ మెడపై కూరగాయల కత్తితో దాడిచేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు మంగళవారం టూటన్ బిస్వాల్‌ను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# నేటి నుంచి బతుకమ్మ చీరెల పంపిణీ

● ఉదయం10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ● ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

అంబర్‌పేటలో పంపిణీకి సిద్ధంగా ఉంచిన బతుకమ్మ చీరెలు

అంబర్‌పేట, అక్టోబర్ 3: ప్రభుత్వం ప్రతి ఏటా బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మహిళలకు చేరెలను అందజేస్తున్నది. ఈ క్రమంలో ఈ ఏడాది సైతం బతుకమ్మ చీరెలను పంపిణీ చేసేందుకు జీహెచ్ఎంసీ అంబర్‌పేట సర్కిల్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 4వ తేదీ నుంచి వీటిని పంపిణీ చేయనున్నారు. అందుకు సంబంధించి నియోజకవ ర్గంలోని ఐదు డివిజన్లలో పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు చీరెల పంపిణీ జరుగనుంది. ఈ నెల 4వ తేదీ అంబర్‌పేట సీపీఎల్ రోడ్డులో గల ఏకే ఫంక్షన్‌హాల్‌లో లాంఛనంగా పంపిణీ చేపడుతున్నారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొని చీరెలను పంపిణీ చేయనున్నారు. మొత్తం సర్కిల్‌లో 62,485 మందికి పంపిణీ చేస్తారు. ఈ నెల 6వ తేదీ నుంచి క్రమం తప్పకుండా ఆయా కేంద్రలలో చీరెలను పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

**కాచిగూడ డివిజన్ పరిధిలో....**

కాచిగూడ డివిజన్‌లోని మోతిలాల్ నెహ్రూనగర్ కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన కేంద్రంలో రేషన్ షాపు నంబర్లు 1674409, 1674411, 1674412లకు సంబం ధించిన ఫుడ్ సెక్యూరిటీ కార్డుదారులు చీరెలను తీసుకోవచ్చు. ఈ కేంద్రం ఇన్‌చార్జి అధికారిగా విశ్వతేజ ఫోన్ నం. 79950 07412 వ్యవహరిస్తున్నారు.

● మోతిలాల్ నెహ్రూనగర్ కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన కేంద్రంలో రేషన్ షాపు నంబర్లు 1674423, 1674436 కు చెందిన కార్డుదారులు చీరెలను పొందవచ్చు.

● కాచిగూడలోని బర్కత్‌పుర వార్డు కార్యాలయంలోని కేంద్రంలో రేషన్ షాపు నంబర్లు 1674421, 1674419 కార్డుదారులు చీరెలు తీసుకోవచ్చు.

**నల్లకుంట డివిజన్ పరిధిలో....**

నల్లకుంట డివిజన్ పరిధిలోని టీఆర్టీ కమ్యూనిటిహాల్ రైల్వే రిజర్వేషన్ కేంద్రంలో రేషన్‌షాపు నంబర్లు 1676665, 1676668 కార్డుదారులు చీరెలు తీసుకోవచ్చు.

● డివిజన్‌లోని సంజీవయ్యనగర్‌లో గల అంబేద్కర్ కమ్యూనిటీహాల్‌లోని కేంద్రంలో రేషన్‌షాపు నంబర్లు 1676672, 1676699 కార్డుదారులు చీరెలను పొందవచ్చు.

● సత్యానగర్ కమ్యూనిటీహాల్ కేంద్రంలో రేషన్ షాపు నంబర్లు 1676673, 1674424 కార్డుహోల్డర్లు బతుకమ్మ చీరెలు తీసుకోవచ్చు.

● శ్రీవిద్యాస్కూల్ దగ్గర గల ఇందిరానగర్ కమ్యూనిటీ హాల్ కేంద్రంలో నంబర్లు 1676670, 1676671గల రేషన్ షాపులకు చెందిన కార్డుహోల్డర్లు చీరెలను పొందవచ్చు.

**గోల్నాక డివిజన్ పరిధిలో...**

గోల్నాక డివిజన్‌లోని గంగానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో రేషన్ షాపు నంబర్ల 1676674, 1676675, 1676691, 1676689 కార్డుదారులు చీరెలు తీసుకోవచ్చు.

● తులసీనగర్ కమ్యూనిటీహాల్‌లోని కేంద్రంలో రేషన్ షాపు నంబర్ల1676692, 1676707 కార్డుదారులు చీరెలు పొందవచ్చు.

● జైస్వాల్‌గార్డెన్ కమ్యూనిటీహాల్‌లో రేషన్ షాపు నంబర్ల 1676697, 1676677 కార్డుదారులు చీరెలు తీసుకోవచ్చు.

● నెహ్రూనగర్ వార్డు కార్యాలయంలోని కేంద్రంలో రేషన్ షాపు నంబర్ల 1674403, 1674495, 1674407, 1674405కు సంబంధించిన కార్డుహోల్డర్లు చీరెలను పొందవచ్చు.

**అంబర్‌పేట డివిజన్ పరిధిలో..**

ప్రేంనగర్ చైతన్యస్కూల్‌లో రేషన్ షాపు నంబర్ల 1676685, 1676619 కు చెందిన వారు బతుకమ్మ చీరెలను తీసుకోవచ్చు.

● ఎంసీహెచ్ క్వార్టర్స్ అంగన్‌వాడి కేంద్రలో రేషన్ షాపు నంబర్ 1676687 వాళ్లు చీరెలు పొందవచ్చు.

● న్యూపటేల్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో రేషన్‌షాపు నంబర్ల 1676694, 1676709, 1676704 కార్డుదారులు చీరెలు పొందవచ్చు.

● బాపూనగర్‌లోని ప్రగతి స్కూల్ అమ్మవారి టెంపుల్ దగ్గరి కేంద్రంలో రేషన్ షాపు నంబర్ల 1676688, 1676662, 1676698 కార్డుదారులు చీరెలు పొందవచ్చు.

● న్యూపటేల్‌నగర్‌లోని మందులబస్తీ కమ్యూనిటీహాల్‌లో రేషన్‌షాపు నంబర్ల 1676695, 1676703 కార్డుదారులు చీరెలను తీసుకోవచ్చు.

**బాగ్‌అంబర్‌పేట డివిజన్ పరిధిలో...**

డివిజన్ పరిధిలోని పోచమ్మబస్తీ కమ్యూనిటీహాల్‌లో రేషన్ షాప్ నంబర్ 1676676, అంబేద్కర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో రేషన్ షాప్ నంబర్1676679 గల కార్డుదారులు తీసుకోవచ్చు.

● డివిజన్‌లోని రామకృష్ణనగర్ కమ్యూనిటీహాల్‌లో రేషన్ షాప్ నంబర్ల 1676706, 1676705, 1676680, 1676683 వాళ్లు చీరెలు పొందవచ్చు.

● శారదానగర్ కమ్యూనిటీహాల్‌లో రేషన్ షాప్ నంబర్లు 1676681, 1676682, తురాబ్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో రేషన్ షాప్ నంబర్లు 1676684, 1676678 గల కార్డుదారులు చీరెలను పొందవచ్చు.

వారి వారి రేషన్ కార్డు నంబర్ల ప్రకారం కేంద్రం ఎక్కడ ఉందో చూసుకోవచ్చునని డీపీవో రజిత తెలిపారు. ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకొని వెళ్లాలని సూచించారు.